# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం | 8 | జూన్ | 2025 | పేజీలు: 5




## మీడియాలో దుష్ప్రచారం మానుకోవాలి

మీడియా సమావేశంలో హెచ్చ రించిన అదిలాబాద్ ఎంపీ జీ. నగేష్

4

# జిల్లాలో ఘనంగా బక్రీద్ పండుగ

ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు

శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు

అదిలాబాదులో భారీ పోలీసు బందోబస్తు పర్యవేక్షించిన ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7 (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బక్రీద్ పండుగను శనివారం క న్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ముస్లింలు ఇద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పండుగ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు ఇద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్ల వారుజామునే లేచి శుభ్రంగా స్నానాలు ఆచరించి కొత్త బట్ట లు వేసుకొని మసీదు లకు వెళ్లి ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఇద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చే శారు. ఇమామ్ ల ఆధ్వర్యంలో ఈ ప్రార్థనలు జరిగాయి. చిన్న, పెద్ద తేడా లేకుండా ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పా ల్గొన్నారు. బక్రీద్ పండుగ సంద ర్భంగా ముస్లింలకు శుభాకాంక్ష లు తెలిపేందుకు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున ఇద్గా ల వద్దకు చేరుకొని

..మిగతా 2లో

## నింగికెగిసిన మూడు దశాబ్దాల ఉద్యమ కెరటం

మూగబోయిన విప్లవ గొంతుక..

ముగిసిన అడేల్లు ఉద్యమ ప్రస్థానం

బీజాపూర్ ఎన్కౌంటర్‌లో 'మైలారపు అడేల్లు' అలియాస్ భాస్కర్ మృతి

మూడు దశాబ్దాలుగా అరణ్యంలోనే..

విషాదంలో పొచ్చెర గ్రామం

మృతదేహం అప్ప గించాలంటున్న కుటుంబీకులు, గ్రామస్తు లు



5



అసెంబ్లీలో ప్రస్తావించినందుకే

## ప్రభుత్వం పొలం బాట

అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

4

# జిల్లాలో ఘనంగా బక్రీద్ పండుగ

**మొదటి పేజీ తరువాయి...**

ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరినొకరు కౌగిలించుకుంటూ అలై బలై చేసుకుంటూ శుభా కాంక్షలు తెలుపుకున్నారు. బక్రీ దు పండుగ సందర్భంగా ఎ లాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా గట్టి పోలీసు బందోబస్తును ఏర్పా టు చేశారు. తెల్లవారుజాము నుంచే మస్జిద్ ల వద్ద, ఈద్గాల వద్ద పోలీసు బందోబస్తును ఏ ర్పాటు చేశారు. ఈద్గాల వద్ద, ప్రార్థనల అనంతరం కూడా ప్ర ధాన కూడళ్ల వద్ద, పోలీసు బ లగాలను మోహరించి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ జరుపుకోవడం వల్ల పోలీసులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఈ పోలీసు బందోబస్తును ఆదిలా బాద్ జిల్లా లో ఎస్పి అఖిల్ మహాజన్ వెను వెంటనే పర్య వేక్షించారు. బక్రీద్ పండుగ సం దర్భంగా ప్రజలు మత సామర స్యాన్ని కలిగి ఉండాలంటూ ఎ స్పి పలు సూచనలు చేశారు. ప్రధాన కూడళ్ళు, మసీదుల వద్ద ప్రత్యేక పికేట్స్ ను ఏర్పా టు చేశారు. జిల్లావ్యాప్తంగా బక్రీద్ సందర్భంగా పటిష్ట బం దోబస్తును ఏర్పాటు చేసిన నే పథ్యంలో ఈ బందోబస్తులో డిఎస్పీలు జీవన్ రెడ్డి,పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, పట్టణ సిఐలు తదితరులు బం దోబస్తు పర్యవేక్షించారు. ఇద్గా మైదానంలో కూడా పోలీసు బందోబస్తును ఏర్పాటు



చేసి ఈ ప్రక్రియను జిల్లా ఎస్పీ అఖి ల్ మహజాన్ పర్యవేక్షించారు.

**హిందూ ముస్లీం భాయ్ భాయ్ :**

**కంది శ్రీనివాస రెడ్డి**

ఈద్గా వద్ద ముస్లీం సోదరుల ను కలిసి బక్రీద్ శు భాకాంక్షలు తెలిపారు. హిందూ ముస్లీం లందరు నదుల సంగమం వలే కలసి మెలసి ఉండాలని ఆది లాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణం లోని ఈద్గా వద్ద ముస్లిం సోద రులను కలిసి ఆలింగనం చేసు కుని పండగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగనిరతికి ఈ పండగ నిదర్శనమన్నారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ముస్లీం లందరు పం డుగను భక్తిశ్రద్ధలతో ఆనందం గా జరుపుకుంటారని, అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరు సుఖ శాంతులతో ఉం డాలని ఆకాంక్షించారు. ఈ కా ర్యక్రమంలో డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మాజీ మున్సి పల్ వైస్ ఛైర్మన్ జహీర్ రంజా ని, మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్, రషీద్, దర్శనాల లక్ష్మ ణ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ము డుపు ప్రభాకర్ రెడ్డి, ముజాహి దీన్, సుధాకర్ గౌడ్, ఎల్టి భోజా రెడ్డి, ఎంఏ షకీల్, దాసరి ఆశ న్న, అఫ్రోజ్, ఖయ్యుమ్, అతి క్, అఖిల్ రెడ్డి, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**కార్యకర్తలతో కలిసి సేమియా**

**సేవించన మాజీ మంత్రి**

బక్రీద్ పండుగను పురస్కరిం చుకొని అభిమాని పంపించిన సేమియాలను కార్యకర్తలతో క లిసి తాగుతూ మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామ న్న బక్రీద్ శుభాకాంక్షలు తెలి య జేశారు. మాజీ మంత్రి జో గు రామన్న పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త ఆ లం బక్రీద్ సందర్భంగా సేమి యాలను బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చా రు. మాజీ మంత్రి జోగు రామ న్న సంతోషం వ్యక్తం చేస్తూ కార్యకర్తలతో కలిసి బక్రీద్ సేమి యాలను తాగుతూ ఆనంద వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ బక్రీద్ పండగను కుటుంబ స మేతం గా సంతోషంగా జరుపు కోవాలని కోరారు. ప్రతి ఏటా రంజాన్ బక్రీద్ పండగలను భి న్నత్వంలో ఏకత్వాన్ని చాటు తున్నాయన్నారు.



## కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం

**లక్షెట్టిపేట జూన్ 7 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమం లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ఇళ్లలోకి తిరుగుతూ నూతన విద్యార్థులను ప్రవేశం చేసుకుంటున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మేలని వారికి నచ్చజెప్పి ప్రవేశాలను చేసుకుంటున్నారు. ప్రభుత్వం చదువుతో పాటు పోషకాహారాన్ని కూడా అందిస్తుందని,పిల్లలు ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలకు రావాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తాము విద్యార్థుల వద్దకు వెళ్ళినప్పుడు అనుకోని రీతిలో స్పందన ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి స్పందన ఇలాగే ఉంటే రాబోయే కాలంలో ప్రభుత్వ పాఠశాలలు వెలుగు వెలుగుతాయని ప్రైవేట్ పాఠశాలలు ఇకముందు ఉండవని ఈ సందర్భంగా వివరించారు.

## బయటికి వెళ్లేముందు ముఖానికి మాస్కులు తప్పనిసరి వాడండి

**కరోనా కట్టడికి మాస్కే మందు**

**భౌతికదూరం పాటించి స్వీయరక్షణ పొందాలి**

**తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సాగర్**



**బెల్లంపల్లి, జూన్ 07(ప్రజాజ్యోతి)** దేశవ్యాప్తంగా కరోనా మహమ్మారి విజృంభిస్తోంది. లాక్ డౌన్ సడలింపులతో రాష్ట్రంలోనూ రోజురోజుకూ వైరస్ ఉధృతి తీవ్రమవుతుంది. ఈ సమయంలో స్వీయ రక్షణ ఎంతో ముఖ్యం. సమాజానికి మేలు చేయాలంటే భౌతికదూరం తప్పకుండా పాటించండి. బయటకు వెళ్లేటప్పుడు మాస్కులు తప్పకుండా ధరించండి. వర్షాకాలం సీజన్ ప్రారంభం కాబోతుంది. కాబట్టి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి. మీ చేతులను ఎప్పటికప్పుడు శానిటైజర్ లేదా సబ్బుతో కడుకోండి. కాడ కాషాయం తాగుతూ... రోగ నిరోధక శక్తి పెంపొందించుకోండి. కరోనాతో కలిసి జీవించాల్సిన పరిస్థితి వచ్చింది. వ్యక్తిగత రక్షణే మీకు, మీ కుటుంబానికి, సమాజానికి ఎంతో మేలు చేస్తుంది.



## బక్రీద్ పర్వదిన సందర్బంగా మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు

**బెల్లంపల్లి, జూన్ 07(ప్రజాజ్యోతి)** బక్రీద్ పర్వదిన సందర్భంగా తాండూర్ లోని మజీద్ లో ప్రార్థనలు చేస్తున్న మైనార్టీ సోదరులకు పండగ రోజు శుభాకాంక్షలు తెలియజేసిన తాండూర్ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా మరియు తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టేం విష్ణు కళ్యాణ్ ఈ కార్యక్రమం మైనారిటీ నాయకులు జూబైర్ ఆదాం ఖాన్ సర్వర్ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు..



## దేశహితం కోసం ప్రధాని మోదీ ఎన్నో మార్పులు తెచ్చారు

**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)** దేశహితం కోసం ప్రధాని నరేం ద్ర మోదీ తన 11సంవత్సరాల పాలన లో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నా రు. శనివారం భైంసా పట్టణం లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యా క్టరీ లో పట్టణ బిజెపి శాఖ ఆ ధ్వర్యంలో మోదీ 11 సంవ త్సరాల పాలన పై ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడారు. నోట్ల రద్దు చారి త్రాత్మక నిర్ణయం అని, ఈ నిర్ణ యం తో పాకిస్తాన్ ఆర్థిక వ్యవ స్థ ను చిన్నభిన్నాం చేసిన ఘన త మోదీదే నన్నారు. ఆపరేషన్ సింధూర్ తో శత్రు దేశాన్ని గజ గజ లాడించమన్నారు. ఓకే చ ట్టం, ఓకే దేశం, నినాదం తో 370 ఆర్టికల్ ను రద్దు చేయ డం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో ఎ న్నో సంక్షేమ పథకాలు అమ లు అయ్యాయన్నారు. కేంద్రం చేపడుతున్న సంక్షేమ పథకాల ను ప్రతి కార్యకర్త ప్రజల్లో తీసు కెళ్లాలని అన్నారు. రాబోవు స్థా నిక సంస్థల ఎన్నికల్లో విజయ మే లక్ష్యం గా ముందుకు సా గాలన్నారు. అనంతరం 11 సంవత్సరాల పాలన ప్రోగ్రాం కన్వీనర్ గా ఎన్నికైనా ముల్లవా ర్ అనిల్, కో కన్వీనర్ బండారి దిలీప్ ను శాలువ తో సత్కరిం చారు. ఈ కార్యక్రమం లో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, పట్టణ అధ్యక్షులు రావుల రాము, బి జెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుపోతుల మల్లేష్, నాయ కులు గాలి రవి, తుమ్మొల్లద త్త్రాత్రి తదితరులు ఉన్నారు.



## బీజేపీ ఉపాధ్యక్షున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బీజేపీ పార్టీ ఉపాధ్యక్షులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దినేష్ మా టోలియా ను ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ పరామర్శించారు. దినేష్ మాటోలియా మాతృ మూర్తి దుర్గా దేవి మాటోలియా (74) మృతి చెందిన విషయా న్ని తెలుసుకున్న ఎమ్మెల్యే శని వారం రాత్రి వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళుల ర్పించారు. వారి కుటుంబ స భ్యులకు తన ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. దినేష్ మాటోలియా తో మాట్లాడి మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ నాయకులు జో గురవి, వేదవ్యాస్ తదితరులు ఉన్నారు.

## కాలేశ్వరం ప్రాజెక్టుపై కార్యకర్తలతో హరీష్‌రావు లైవ్ కార్యక్రమం

**తిలకించిన మాజీమంత్రి జోగు**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారా న్ని తిప్పికొడుతూ మాజీ మం త్రి హరీష్ రావు ప్రొజెక్టర్ ద్వా రా అవగాహన కల్పించారు. అందులో భాగంగా ఏర్పాటు చేస్తున్న లైవ్ టెలికాస్ట్ యాప్ ద్వారా టీవీలో ప్రత్యక్ష డెబిట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయ గా హరీష్ రావు ఇచ్చిన పిలు పులో భాగంగా మాజీ మంత్రి జోగు రామన్న టీవీలో డెబిట్ సమావేశాన్ని తిలకించారు. ప్ర త్యక్ష ప్రసారం ద్వారా కార్యకర్త లలో కాళేశ్వరం ప్రాజెక్టు పై స మగ్ర విశ్లేషణను వివరించారు. ఈ సమావేశం తో కార్యకర్తల్లో కాంగ్రెస్ ప్రభుత్వ విషపూరిత ప్రచారాలను ఎదుర్కొనేలా అ వగాహన కల్పించారు. మాజీ మంత్రి జోగు రామన్న మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్ళకు కట్టినట్లు ప్రాజె క్టుల నిర్మాణాలు చేపట్టడం జ రిగిందన్నారు. తప్పుడు ప్రచా రాలు చేస్తూ బిల్లులు లేపుకునే కాంగ్రెస్ నేతల మాటలను తి ప్పి కొట్టాలన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ గ్రామాలలో నీ టి సౌకర్యం అందించిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే నని పేర్కొన్నారు. కమిషన్ల ల క్ష్యంగా పనిచేసే కాంగ్రెస్ ప్రభు త్వం బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి న ప్రతిష్టాత్మక పనులపై బుర ద చల్లడమే తప్ప ప్రజా సంక్షే మం పై దృష్టి సారించకపో వ డం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో కెసిఆర్ ప్రభు త్వాన్ని ప్రజలు కోరుకుంటున్నా రని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెట్టు ప్రహ్లాద్, చందాల రాజన్న, బట్టు సతీష్, కొండ గణేష్, అశోక్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ పర్వదిన సందర్భంగా ఎం.ఏ కుటుంబం ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, జూన్ 07(ప్రజాజ్యోతి)** బక్రీద్ పండుగ అందరికి సంతోషాన్ని అందించాలని కోరుకుంటు మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను సోదరభావాన్ని అందరు అనుసరించాలని ఆకాంక్షిస్తూ .ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తాండూరు ఎం.ఏ కుటుంబం వారి ఆధ్వర్యంలో ఇంటి వద్ద 200 మంది ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ,ఈ సందర్భంగా ఎం.ఏ కుటుంబ సభ్యులు ఎండి దావూద్ మాట్లాడుతూ బక్రీద్ పండగ సందర్భంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తూ బక్రీద్ పండగ జరుపుకోవడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎండి జక్రియ ఎండి ఇలియాస్ ఎండి ఈసా ,ఎండి సుబర్,ఎండి ఇబ్రహీం ,ఎండి సిద్ధిక్ ,ఎండి జుబేర్ ఎండి జాహెద్ ఎండి జాకీర్, ఎండి అజీమ్, ఎండి ఇర్ఫాన్ ఎం.ఏ కుటుంబ సభ్యులు మరియు కోరల శంకర్ ,జావిద్ హుస్సేన్ ,గౌస్ హుస్సేన్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు .



# అవోపా సభ్యుల ప్రమాణ స్వీకారం

**లక్సెట్టిపేట జూన్ 7(ప్రజా జ్యోతి):** సామాజిక సేవలో అవోపా ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుంది ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్మాసు కాంతయ్య.సమాజ సేవలో అవోపా ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్మాస్ కాంతయ్య అన్నారు. శనివారం స్థానిక వాసవి మాత దేవాలయంలో మంచిర్యాల జిల్లా అవోపా,యూనిట్ అవోపాల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ అని ఉన్న నానుడిని అవోపా నిజం చేస్తుందన్నారు.పేద వర్గాలకు ఆరోగ్యం,విద్య,వైద్యం వంటి కనీస సదుపాయాలలో సమగ్ర అవగాహన పెంపొందించడంలో అవోపా సక్సెస్ అయిందన్నారు. మంచిర్యాల జిల్లా,యూనిట్ అవోపాలు ఇకముందు కూడా అనేక కార్యక్రమాలు చేపట్టాలని వారికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.కాలేశ్వరంలో పుష్కరాల అప్పుడు డెబ్బై లక్షల రూపాయలతో లక్ష మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంలో ఆర్యవైశ్య సంఘాల పాత్ర ఎనలేనిది అని ఆయన కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజమౌళి యూనిట్ అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి బ్లడ్ గ్రూప్ పరీక్ష చేయించి బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సేవలు అందిస్తే మానవ జన్మ ధన్యమవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి కొంజర్ల శ్రీనివాస్ ఆర్థిక కార్యదర్శి రవీందర్,యూనిట్ కార్యదర్శి చింతల శ్రీనివాస్ ఆర్థిక కార్యదర్శి దొమ్మాటి శ్రీకాంత్ మహిళా అఓప జిల్లా అధ్యక్షురాలు వజ్జల రమాదేవి పట్టణ అధ్యక్షురాలు సరిత వారి కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర కార్యదర్శి గుండా ప్రభాకర్ ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్,లక్సెట్టిపేట కిరాణా సంఘం అధ్యక్షుడు సాయిని రవీందర్,తాటికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో

# దద్ధరిల్లెలా మ్రోగిన తుడుందెబ్బ





**టైగర్ కారిడార్ పేరిట జీవో నం 49 ను రద్దు చెయలాని డోలు సన్నాయి వాయిధ్యాలతో తుడుందేబ్బ అధ్వర్యంలో కలెక్టరెట్ వరకు భారీ ర్యాలీ**

**మా నీళ్లు మా అడవి మా భూమి మాకే అంటూ నినాదాలతో హెూరెత్తించిన ఆదివాసులు**

**టైగర్ జోన్ రద్దు చెయకుంటే తాడో పేడో తేల్చుకుంటమని హెచ్చరించిన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కోట్నక విజయ్ కుమార్**

**మద్దతు తెలిపిన మాజి ఐఏఎస్ ప్రవీణ్ కుమార్ స్థానిక ఎంఎల్ఏ కోవ లక్ష్మి మాజీ ఎంఎల్ఏ కోనేరు కొనప్ప సంపూర్ణ సంఘీభావం తెలిపిన పలువురు బీసీ సంఘాల నాయకులు ఎస్సీ సంఘాల యువజన నాయకులు**

**టైగర్ జోన్ కీ వ్యతిరేకంగా సోమవారం రోజున ప్రతి ఆదివాసి గ్రామంలో నల్ల జెండాను ఎగురవేసి నిరసన తెలుపాలని ఆదివాసీ సంఘాల ప్రకటన**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 07 ప్రజా జ్యోతి** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రములో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ అధ్వర్యంలో టైగర్ కారిడార్ పేరిట జీవో నం 49 నీ రద్దు చేయాలనీ కుమ్రం భీం చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ మార్కెట్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీగ అడివాసులతో మహ ర్యాలి చేశారు అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్ ఎదుట రాజ్ గోండ్ సేవ సమితి గొండ్వాన పంచాయితి రాయ్ సెంటర్ అధ్వర్యంలో గత 10 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్ష లో పాల్గొని సంపూర్ణ సంఘీభావం తెలిపి టైగర్ జోన్ రద్దు చెసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదూ అని అన్నారు సంధర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర జిల్లాల నాయకులు మండలాల నాయకులు ప్రజ ప్రతినిధులు మాజి ప్రజ ప్రతినిధులు పలువురు మాట్లడుతూ టైగర్ జోన్ రద్దు చేయాల్సిందే అడవి నె నమ్ముకొని అడవి నే దేవునిగా భావిస్తూ అడవి నీ కాపాడుకుంటూ వస్తున్న ఆదివాసిలను ఇబ్బందులకు గురి చేస్తున్నా అటవి శాఖ అధికారులూ ఇప్పుడూ టైగర్ కారిడార్ పేరిట జీవో నం 49 నూ తీసుకొని రావటం ఇది చాల అన్యాయమని అన్నారు, చాల సందర్భాలలో పోడు భూముల విషయంలో అటవి శాఖ అధికారులు దౌర్జన్యానికి చేసినా ఘటనలు ఇప్పుడూ కూడా ఆ గాయాలు మనలేదని అలాంటిది ఇప్పుడు టైగర్ జోన్ తీసుకొచ్చి ఆదివాసి హక్కులను కాలరాసే విధంగ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఎన్నో సందర్భాలలో ఆదివాసులకు అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టులు చేసినా దౌర్జన్యాలు అటవి శాఖ చేశారని ఇప్పుడూ టైగర్ జోన్ అమలూ చేస్తే ఆనాటి కుంరం భీం పోరాటం చేసినట్టు ఎదురు దాడులకు దిగుతామని తాడో పెడో తేల్చుకుంటామని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చొరవ తీసుకొని టైగర్ జోన్ రద్దు చేయాలని అన్నారు ఆదివాసి గ్రామాలలో ఇక అటవి శాఖ అధికారులూ వచ్చేదే లేదు ఆని అటవి శాఖ వారిని ఆదివాసి గ్రామాలకూ రాకూడదు అని ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కిన అటవి శాఖ వారికి టైగర్ జోన్ రద్దు చేయాలనీ అల్టిమేటం జారీ అని అన్నారు ఆదివాసి ప్రతి గ్రామంలో అటవి శాఖ కు వ్యతిరేకంగా టైగర్ జోన్ రద్దు చేయాలనీ నిరసిస్తూ సోమవారం రోజున గ్రమ గ్రామాన నల్ల జెండాలు ఎగరువేసి నిరసన తెలపాలని ఆదివాసి సంఘాలు తుడుందేబ్బ రాజ్ గొండ్ సేవ సమితి గొండ్వనా పంచాయితి రాయ్ సెంటర్ మరియు ఆదివాసి పలు సంఘులు ప్రకటించారు కార్యక్రమంలో వీరితోపాటు రాజ్ గొండ్ సేవా సమితి జాతీయ నాయకులు, సిడం అర్జు మాస్టర్ ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్స పోచయ్య కుమ్రం భీం ఆసిఫాబాద్ తుడుందేబ్బజిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్, అదిలాబాద్ తుడుందేబ్బ జిల్లా అధ్యక్షులు పెందొర్ దాదిరావ, రాజ్ గొండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు మడవి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పచ్చకీ కేశవ్ రావు మడ వి నర్సింగరావు పేందూర్ ధర్మ ,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మడవి భారత్ భూషణ్ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ మారుతి తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వెడ్మ భగవంత్ రావు డివిజన్ నాయకులు కనక ప్రభాకర్ కొర్కేట జ్ఞానేశ్వర్, తుంరం సందీప్ మరియు వివిధ సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు యువకులు జాతి ప్రజలు పాల్గొన్నారు



# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి

**నార్నూర్ జూన్ 07(ప్రజా జ్యోతి)** పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని మండలం విద్యాధికారి అనిత పవర్ అన్నారు శనివారం బడిబాట కార్యక్రమం వాడ వాడ తిరుగుతూ పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లలో కల్పిస్తున్నటువంటి సౌక ర్యాలు మౌలిక సదుపాయా లు, డిజిటల్ క్లాస్ రూమ్స్, బోధన కృత్రిమ మేధా తరగతు ల నిర్వహణ, అనుభవ అను భవజ్ఞులైనటువంటి ఉపాధ్యా యులచే పాఠశాలలో బోధిన , తెలుగు ఇంగ్లీష్ మీడియం కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వ హించడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నిలుస్తున్నాయని పదవ తరగ తి ఫలితాలలో ఉన్నత ఫలితా లను సాధించుకున్నా. ప్రభుత్వ పాఠశాలలు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రకళ ప్రభాకర్ ఉపాధ్యాయులు జితేందర్ అశ్విన్ జగన్నాథ్ రాజ్ కుమార్ వాడెన్ రవి తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన గజానంద్ నాయక్

నార్నూర్ జూన్ 07(ప్రజా జ్యోతి) ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు నార్నూర్ మండల కేంద్రంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగానికి మరియు శాంతి సమరస్యానికి ప్రతీక అని ఆయన అన్నారు. సుఖ సంతోషాలతో మెలగాలనీ అయన అభిలషించారు. సదర్ హసన్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, మహ్మద్ ఖురేషి, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సుల్తాన్ ఖాన్, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ ఫిరోజ్ ఖాన్,అలఫ్ ఖాన్, బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఖాసిం, అధ్యక్షులు షకీబ్, షేక్ హుస్సేన్, షేక్ అహ్మద్, దళితరత్న కోర్రల మహేందర్, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సోయల్, కరీం ఖాన్ రఫిక్, షేక్ అహ్మద్, బాబు భాయ్, కాంగ్రెస్ యువ నాయకుడు యాసిన్, రియాజుద్దిన, బషీర్, డాక్టర్ సత్తార్, మసూద్,జబ్బార్,ఖాజా, జకీర్, చోటు, అంజత్, సహాభాజ్ తదితరులున్నారు.



## నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**బెల్లంపల్లి, జూన్ 07(ప్రజాజ్యోతి)** తాండూరు మండలం రాజీవ్ నగర్ గ్రామపంచాయతీ లో ... బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు చొప్పదండి నరేష్ ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయడం జరిగింది ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి... ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్ మరియు సింగిల్ విండో వైస్ చైర్మన్ సురం దామోదర్ రెడ్డి మరియు తాండూర్ మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పుట్ట శ్రీనివాస్ మరియు మాదారం ఫ్లోర్ లీడర్ కృష్ణపెల్ల లచ్చన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిబాబు కొంకా అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## పి.ఎం.శ్రీ సంగీత పరికరాలు మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాలకు పంపిణీ

**ఖానాపూర్ జూన్ 7 (ప్రజా జ్యోతి )** పి.ఏం.శ్రీ. (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా) పథకం లో కొనసాగుతున్న ఖానాపూర్ మండలం లోని ఏకైక మస్కాపూర్ హైస్కూలుకు శనివారం సంగీత పరికరాలు పంపించారు విద్యార్థులు చదువు,ఆటలతో పాటు సంగీతములో సైతం నైపుణ్యం సాధించాలన్న తలంపుతో పరికరాలు పంపిణీ చేశారని ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు వెల్లడించారు. కాగా సరఫరా ఐన మృదంగం,తబలా,డోలు, వయోలిన్ లను టీచర్లు వెన్నం అంజయ్య, పడాల దీప్తి,శోభారాణి,చందన,రాపర్తి కిషన్ ప్రసాద్, చాట్ల విజయకుమార్ ప్రదర్శించారు. రానున్న విద్యాసంవత్సర ప్రారంభంలో పాఠశాలలో ఈ సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్న దృశ్య పేద విద్యార్థులు ప్రభుత్వ బడిలో చేరాలని కోరారు

## అసెంబ్లీలో ప్రస్తావించినందుకే ప్రభుత్వం పొలం బాట

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)** వర్షాకాల సమయంలో రైతులు తమ చేనులకు వెళ్లడానికి సరై న రహదారులు లేక తీవ్ర ఇ బ్బందులు పడుతున్నారని ఇ టీవల అసెంబ్లీలో ప్రస్తావించ డంతో ప్రభుత్వం స్పందించి పొలం బాట కార్యక్రమాన్ని చేప ట్టిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఇం దులో భాగంగా శనివారం జైన థ్ గ్రామం నుండి చేనులకు పోవడానికి 28 లక్షల నిధుల తో సుమారు 5 కిలోమీటర్ల ర హదారి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. విడత లవారీగా నియోజక వర్గంలోని అన్ని గ్రామాల రైతులు వర్షా కాలం సైతం చేనులకు వెళ్లే వి ధంగా రోడ్డు సౌకర్యం కల్పించ డానికి కృషి చేస్తున్నా మన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఇప్పటికే ఒక ప్రణా ళిక రూపొందించామని అన్నా రు. చేనులకు రోడ్లు వేసే సమ యంలో ఇరుకుగా ఉన్న మా ర్గం ఉన్న చోట రైతులు సైతం స్థలం ఇవ్వడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్య క్ర మంలో అధికారులు,మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, నాయ కులు అశోక్ రెడ్డి, రాకేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, ప్రతాప్ యాదవ్, లక్ష్మన్న, అశోక్, లింగారెడ్డి, గం గాధర్, సన్నీ, విశాల్, తదిత రులు పాల్గొన్నారు.

# సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్కు సంప్రదించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సైబర్ నేరాలకు ప్రజలకు అప్ర మత్తత ప్రధాన అస్త్రం**

**సైబర్ బారిన పడిన గంటలో పు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువ**

**గతవారం జిల్లాలో దాదాపు 15 ఫిర్యాదులు నమోదు**

**ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తు తం చలామణిలో ఉన్నవి**

**జిల్లా సైబర్ బృందంచే ప్రతిరో జు ప్రజలకు విస్తృతంగా అవ గాహన కార్యక్రమాలు**

**భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు వహించాలని సూచ న**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)** రానున్న భవిష్యత్తు ప్రపంచం లో సైబర్ నేరాలకు గురై ప్రజ లు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన ఖ చ్చితంగ కలిగి ఉండాలని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యా లయం నుండి ఒక పత్రిక ప్రకట న విడుదల చేస్తూ, సైబర్ నేరా లకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచిం చారు. ముఖ్యంగా సైబర్ నేరా లకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ హవర్ లో ఫిర్యాదు చేయడం చాలా ము ఖ్యమైనదని తెలిపారు. సమా జంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మరింత అవగాహన కార్యక్రమాలు ని ర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీ డియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజి టల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడి ట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కు వగా జరుగుతున్నదని, ప్రజల కు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్త మ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల లో ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసు కోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుంద ని ఇలాంటి వాటికి గురైనప్పు డు వెంటనే జిల్లా పోలీస్ యం త్రాంగాన్ని సంప్రదించాలని తె లిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెం ట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యా శతో డబ్బులను వారికి విడత ల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అన వసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు.



### ఆదిలాబాద్ జిల్లాలో గత వారం రోజులుగా నమోదైన పలు కేసుల వివరాలు

ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి గత రెండు నెలలుగా జైనం బ్రో కింగ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గ్రూప్ లో పెట్టుబడి పెట్టడం ప్రారంభించా రు. ఈ గ్రూప్‌లో సభ్యులు మొ దట స్టాక్ ట్రేడింగ్‌పై దృష్టి సారి స్తారని, అయితే, స్టాక్ మార్కె టింగ్‌లో పెట్టుబడి పెట్టి సుమా రు 28 లక్షల రూపాయలు నష్ట పోయానని, ఈ విషయాన్ని పరిశీలించి, %ఔష్టఫ్–రాూజూజూ%గ్రూప్ “%ఋఅఁశ్రీవర్ఱఎ్ఒ ఖీశీతీవ–ఝర్% 262” లో ఉన్న సభ్యులు నన్ను మోసగించారని నేను గుర్తించి, సైబర్ కార్యాలయాన్ని సంప్ర దించడం జరిగింది. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ పరిధిలో ని ఒక వ్యక్తి ఒక నకి లీ అక్రమ వెబ్‌సైట్ లోని బెట్టిం గ్ కార్యకలాపాల్లో పాల్గొనమని డబ్బులు ఎక్కువగా సంపా దించవచ్చు అని తప్పుదారి పట్టించిన సైబర్ నేరగాళ్లు. వారు మ్యాచ్ ఫలితాల ముందస్తు అంచనాలు ఇచ్చి, ఖచ్చితమైన లాభాలు వస్తా యని హామీ ఇచ్చారు. అయి తే, చెల్లింపు చేసిన తర్వాత తనకు ఎటువంటి సహాయం గానీ, గెలుపు మొత్తం గానీ అందలేదు. అప్పుడే ఇది ఒక మోసం వెబ్‌సైట్ అని అతనికి తెలియ వచ్చింది. ఈ మోసం నందు అతను పదివేల రూపా యలను పోగొట్టుకోవడం జరి గింది. ఉట్నూరు మండలం లోని చేతన్ కుమార్ అనే వ్యక్తి కి %ఔష్టఫ్–రాూజూజూ%లో ఒక మెసేజ్ వచ్చింది. మెసేజ్ పంపిన వ్యక్తి పేరు మిస్సు పల్లవి ఝా, ఆమె తనను ప్రైవేట్ కంపెనీలో రిసె ప్షనిస్ట్ ఇన్‌ఛార్జ్ అని పరిచ యం చేసుకుంది. ఆమె చెప్పి నది ఏమిటంటే, “మీరు ఇంటి నుంచే చేసుకోగలిగే పార్ట్ టైం జాబ్ ఇస్తున్నాం, వర్కింగ్ అవ ర్స్ ఫ్లెక్సిబుల్ గా ఉంటాయి. జాబ్, జీతం వివరాలు చెప్ప నా?” అని అడిగింది. ఆ తరు వాత ఆమె వివరించింది %–% “జాబ్ ఏంటంటే, గూగుల్ మ్యాప్స్ లో హోటల్స్ కి 5 స్టార్ రివ్యూలు ఇవ్వాలి. మీరు రోజుకి పూర్తిచేసే టాస్కులపై ఆధారపడి రోజుకి ₹2000 నుంచి ₹8000 వరకు జీతం ఉంటుంది. మీరు ఒక్క టాస్క్ పూర్తి చేస్తే వెంటనే జీతం వస్తుంది, ఆపై తరువాత టాస్క్ ఇస్తాం” అని చెప్పింది.

విత్‌డ్రా కోసం సీనియర్ రిసెప్ష నిస్ట్ చందా ని సంప్రదించ మం ది. నా డబ్బు తిరిగి ఇచ్చింది. అప్పుడే నాకు ఇది నమ్మకంగా అనిపించింది. తర్వాత ఆమె మరో ప్రీపెయిడ్ టాస్క్ ఇచ్చిం ది. నేను ముందుగా తిరస్కరిం చినా, ఆమె తిరిగి తిరిగి అడు గుతూ మెంటల్‌గా ఒత్తిడి చే సింది. చివరికి నాకు మైండ్ వా ష్ అయిపోయి, “ఇంకా డబ్బు వస్తుందేమో” అనే ఆశతో అం గీకరించాను. అప్పుడు ఆమె నాకు మరో టీచర్ ఐడీ పంపిం ది %–% పేరు అంద్రే కోవల్స్కి మొ దటి ఆర్డర్‌కు నేను ₹9700 చె ల్లించాను. ఆ తరువాత అత ను మరో టాస్క్ ఇచ్చాడు, అది ₹38,000. రెండు ప్రీపె యిడ్ టాస్కులు చేసిన తరు వాత “ఇవి సరిపోతాయి” అని అనుకున్నాను. కానీ అతను మళ్లీ మరో టాస్క్ ఇచ్చాడు %–% అది ₹77,000. ఆ డబ్బు చె ల్లించకపోతే “మీ డబ్బంతా పో తుంది” అని బెదిరించాడు. నా కు భయంగా అనిపించి, నా స్నేహితుని సహాయం తీసుకు ని ₹77,000 రుణంగా తీసుకు ని అతనికి పంపించాను. కానీ ఆ తరువాత కూడా మళ్లీ ఇం కొక టాస్క్ ఇచ్చాడు. ఇలా టా స్క్ మీద టాస్కులు ఇచ్చి న ప్పుడు ఆయన మోసపోయాన ని గ్రహించి సైబర్ పోలీసులకు సంప్రదించాడు. ఇలా విడతల వారీగా ఆయన ఒక లక్ష 30 వే ల రూపాయలను పోగొట్టు కో వడం జరిగింది. ఇచ్చోడ మం డలంలోని ఒక వ్యక్తికి టెలి గ్రా మ్ ద్వారా ఒక మెసేజ్ వచ్చిం ది. ఆ మెసేజ్‌ను వాట్సాప్‌లోకి మారు–స్తూ, “మీరు పెట్టుబడి పెడితే మీకు డబ్బు డబుల్ చేస్తాం” అని చెప్పారు. వారు నాకు “ఎంత పెట్టుబడి చేయా లనుకుంటున్నారు?” అని అడిగారు. బాధితుడు ₹20,000 పెట్టుబడి చేస్తానని చెప్పాడు. తరువాత వారు చెప్పారు, “మీకు ₹1,39,900 లాభంగా వచ్చింది, కానీ మీరు దానిని విత్‌డ్రా చేసుకోవాలంటే ముందుగా 25 శాతం చెల్లిం చాలి” అన్నారు. ఆ కిందా బా ధితుడు ₹34,975 చెల్లించా డు. ఆ తరువాత, “మీకు ఖా తా క్రియేట్ చేయాలంటే ₹39,999 మరోసారి చెల్లిం చాలి” అని చెప్పారు. నా దగ్గర డబ్బు లేకపోవడం వల్ల నేను పంపలేకపోయాను. దాంతో, వారు నా ఖాతాను బ్లాక్ చేసి, వాట్సాప్ చాటింగ్‌ను కూడా క్లోజ్ చేశారు. టెలిగ్రామ్ కూడా డిలీట్ చేశారు. అని ఫిర్యాదు చేయగా, బాధితుడు మొత్తం చెల్లించిన మొత్తం ₹54,975. మోసపోవడం జరిగింది.

### ఆన్ లైన్ మోసాలు – వ్యాపార మరియు పెట్టుబడి మోసా లు ఇతర రకాలు

బాధితుడికి గుర్తు తెలియని టెలిగ్రామ్ ఐడీ నుండి ఒక మెసేజ్ వచ్చింది, అందులో క్రిప్టోకరెన్సీ/బిట్‌కాయిన్‌లో పెట్టుబడి పెట్టమని సూచిస్తూ ఒక లింక్ ఇవ్వబడింది. ఆ లింక్ ద్వారా బాధితుడు నమో దు అయ్యాడు. అనంతరం టెలిగ్రామ్‌లో పెట్టుబడి ఎలా చేయాలో వారికి గైడ్ చేశారు మరియు బాధితుడు డబ్బును పెట్టుబడి చేశాడు. తరువాత పెద్ద మొత్తం పెట్టుబడి చేసిన తర్వాత, బాధితుడు ఆ డ బ్బును విత్‌డ్రా చేసుకోలేని పరిస్థితి ఎదురైంది. అప్పుడు అతనికి ఇది ఒక మోసం అని తెలిసి, 1930 నంబర్‌ను సం ప్రదించాడు.

## మీడియాలో దుష్ప్రచారం మానుకోవాలి

**మీడియా సమావేశంలో**

**హెచ్చ రించిన అదిలాబాద్ ఎంపీ జీ. నగేష్**

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)** జిల్లాల్లో కొంత మంది మిడియా వారు కావాలని తనపై తప్పు డు వార్తలు ప్రచురించడం, ప్ర సారం చేయడం సరైంది కాదని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన మీ డియా సమావేశంలో మాట్లా డుతూ గత కొన్నీ రోజులుగా కొన్ని ఛానల్ లు, వారి రేటింగ్ కొరకు అసత్య వార్తలు ప్రసరి స్తున్నాయని, ఇంకోసారి అలా నిరాదరణ ప్రచురిస్తే చట్టపర మైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. దేశ ప్రధాని న రేంద్ర మోడీ పాలనవైపు ప్రపం చ దేశాలు చూస్తున్నాయని, అలాంటి నాయకత్వంతో కలసి పని చేయడం అదృష్టంగా భా విస్తున్నానని అలాంటిది నేనే దో బిజెపి కి షాక్ ఇస్తున్నారు. వ్రాయడం కాదని ఇంకోసారి అలా దుష్ప్రచారం చేస్తే వ్రాసి న వారికి చట్టరీత్య షాక్ ఇస్తా మని అన్నారు. ఈ సమావే శం లో మాజీ జడ్పిటిసి తాటీపెల్లి రాజు, క్రిష్ణ కుమార్, చంద్రకాం త్, వెంకటస్వామి, అరుణ్, సదానందం తదితరుల పాల్గొ న్నారు.



## మస్కాపూర్ టీచర్ల బడిబాట

**ఖానాపూర్ జూన్ 7 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించాలని రెండోరోజు బడిబాటలో బాగంగా శనివారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ హైస్కూల్ టీచర్లు సుర్జాపూర్ గ్రామపంచాయతీ లోని బుడగ జంగంవాడలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు విద్య ప్రాధాన్యతను తెలిపి, ప్రభుత్వ బడి లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, వెన్నం అంజయ్య,జాడి శ్రీనివాస్,రాపర్తి కిషన్ ప్రసాద్, చాట్ల విజయ్ కుమార్ లు పాల్గొన్నారు



## సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**కడెం,జూన్ 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని లింగాపూర్ గ్రామ రైతులు, నాయకులు శుక్రవారం ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు సమ స్యలు పరిష్కరించాలని కోరు తూ ఒక వినతి పత్రం అందజే శారు. శుక్రవారం కడెం వచ్చిన ఎమ్మెల్యేను కలిసి సమస్యలు తీర్చాలని కోరారు. గోదావరిపై మామడ మండలంలో నిర్మిం చిన సదర్మాట్ కొత్త బ్యారేజీలో నీటిని నిల్వ చేసి, కడెం మండ ల రైతులకు, కడెం ప్రాజెక్టుకు నీటిని ఇవ్వాలని కోరారు. ఖా నాపూర్, లింగాపూర్ మీదుగా బెల్లాల్ రోడ్డును వెడల్పు చేసి రవాణా సదుపాయాన్ని మెరు గుపరచాలని కోరారు. లింగా పూర్ లో మంజూరైన కళ్యాణ మండపం, హైస్కూల్ భవనం నిర్మాణం చేపట్టాలని కోరారు.



## మున్నూర్ కాపు సంఘం కార్యవర్గం

**కడెం, జూన్ 7 (ప్రజా జ్యోతి):** మండలంలోని లింగాపూర్ పెద్ద మున్నూరు కాపు సంఘం నూ తన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కసుల రాజేశ్వర్, ఉపాధ్యక్షు డి గా కోల భీమన్న, కోశాధికారిగా దేశెట్టి నాగరాజు, కార్యదర్శిగా గాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శిగా దేశెట్టి చిన్న రాజన్న, స భ్యులుగా పలువురిని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద మున్నూరు కాపు నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు అభినందిం చారు.

# నింగికెగిసిన మూడు దశాబ్దాల ఉద్యమ కెరటం

### మూగబోయిన విప్లవ గొంతుక .. ముగిసిన అడేల్లు ఉద్యమ ప్రస్థానం
### బీజాపూర్ ఎన్కౌంటర్ లో 'మై లారపు అడేల్లు' అలియాస్ భాస్కర్ మృతి
### మూడు దశాబ్దాలుగా అరణ్యంలోనే.. విషాదంలో పొచ్చెర గ్రామం
### మృతదేహం అప్ప గించాలంటున్న కుటుంబీకులు, గ్రామస్తు లు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)** మావోయిస్టులకు మరో ఎ దు రు దెబ్బ తగిలింది. మూడు ద శాబ్దాల ఉద్యమ కెరటం నింగికె గిసింది. నూనుగు మీసాల ప్రా యం లోనే అడవి బాట పట్టి వి ప్లవోద్యమంలో అంచె లంచెలు గా ఎదిగిన ఆ గొంతు శాశ్వతం గా మూగబోయింది. మావో యిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల డివిజన్ ఇన్చార్జి మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్(53) ప్రస్థానం ఇక ము గిసింది. చత్తీస్ గఢ్ రాష్ట్రం లో ని బీజాపూర్ జిల్లా నేషనల్ పా ర్క్ ఆటవీ ప్రాంతంలో శుక్రవా రం జరిగిన ఎన్ కౌంటర్ లో అ డేల్లు అలియాస్ భాస్కర్ మృ తి చెందాడు. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జ రిగి న కాల్పుల్లో ఆయన తుది శ్వా స విడిచారు. బాల్యం నుంచి అభ్యుదయ భావాలు కలిగిన అడేల్లు మరణవార్త జిల్లాలో ని బోథ్ మండలం పొచ్చెర గ్రా మాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. 30 ఏళ్ల క్రితం జ్ఞాప కా లను ఆ ఊరు ఒక్కసారి గా నె మరు వేసుకుంది.

**అడెల్లు ప్రస్థానం ఇదీ..**

అడేల్లు స్వస్థలం అదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొ చ్చెర గ్రామం. తల్లి దండ్రులు పోతన్న, పోషవ్వకు నలుగురు సంతానం. మైలారపు పెద్ద అ డేళ్లు, మైలారపు సీతారాం, మైలారపు ఆడేల్లు, మైలారపు చిన్న ఆడేళ్ళు. తల్లిదండ్రులు కొన్నేళ్ల క్రితమే మృతి చెందా రు.

సోదరులు ప్రస్తుతం గ్రామం లో వ్యవసాయ కూలీలు గానే పనిచేస్తున్నారు.దున్నే వాడిదే భూమి నినాదం, పేదరికం అడే ల్లు ను నక్సల్ వైపు నడిపించిం ది. నిరుపేద కుటుంబంలో పు ట్టిన ఆయనను 1989లో జరి గిన భూపోరాటం ఆకర్షించింది. అడెల్లు చిన్నప్పటి నుంచి తల్లి దండ్రులు, సోదరుల తో కలిసి కూలి పనులకు వెళ్తుండేవాడు. భూస్వాముల పెత్తందారితనా న్ని తరచూ ప్రశ్నించే వాడు.

**విద్యాభ్యాసం.......**

బోథ్ మండల కేంద్రంలోని ప్ర భుత్వ ఉన్నత పాఠ శాలలో ప దో తరగతి వరకు చదివాడు. 1989లో నిర్మల్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంట ర్ పూర్తి చేశాడు. నిర్మల్ లో డి గ్రీ చదువుతున్న రోజుల్లో విప్ల వ సిద్ధాంతాలకు ఆకర్షితుడై రాడికల్ స్టూడెంట్ యూనియ న్ లో చేరాడు.

**రాడికల్ నుంచి దళం లోకి..**

పట్టణంలో కళాశాలలో జరిగే పలు రాడికల్ స్టూడెంట్ యూ నియన్ కార్యకలాపాలు లో చురుగ్గా పాల్గొనేవాడు. గ్రామా ల్లో తిరుగుతూ ప్రజలను చైత న్య పరిచాడు. ఈ క్రమంలో 1995 ప్రాంతంలో నక్సలైట్ గా మారాడు. దళం లోకి ప్రవేశిం చాడు. మొదట దళ సభ్యుడి గా పనిచేసిన ఆయన ఇంద్రవె ల్లి డిప్యూటీ కమాండర్ స్థాయి కి ఎదిగాడు. అక్కడి నుంచి ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం లో కి వెళ్ళాడు. ఉమ్మడి అదిలా బాద్ జిల్లా పై పూర్తిస్థాయి ప ట్టు సాధించాడు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కొమరం భీం ఆసి ఫాబాద్, మంచిర్యాల డివిజన్ కమిటీకి సారథ్యం వహిస్తూ క రోనా సమయంలో ఉమ్మడి జిల్లాలో రిక్రూట్మెంట్ బాధ్యత లు చేపట్టినట్లు సమాచారం. గతంలో అడేళ్లు దళాన్ని పట్టు కోవడమే లక్ష్యంగా పోలీస్ బలగాలు ఉమ్మడి జిల్లాలో బి రిసాయి, మంగి, ఖానాపూర్, మామడ ప్రాంతాల్లో జల్లెడ ప ట్టినా అడేల్లు అచూకి లభించ లేదు.పలుమార్లు పోలీసులకు చిక్కి నట్టే చిక్కి తప్పించు కు న్నాడు. 2020 సెప్టెంబర్ 19 నా కదంబ అడవుల్లో పోలీసు లు , మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో నుంచి అడే ల్లు క్షణాల్లో తప్పించుకున్నా డు. 1994లో పోలీసులు అడ విలోను మందమర్రి మండలం మామిడి గుట్ట ఏరియాలో అరె స్టు చేశారు.రెండు సంవత్సరా లు జైలు జీవితం గడిపిన అడేల్లు బయటకి వచ్చిన అనంతరం మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. గత రెండేళ్ల క్రితం అనారోగ్యం కారణంగా ఒక మాజీ ప్రజా ప్రతినిధి తో జనజీవన స్రవంతిలోకి వచ్చేం దుకు ప్రయత్నించి విఫలం చెం దాడు. ప్రస్తుతం ఆడేళ్లు పై 25 లక్షల రివార్డు ఉంది.

**ధళంలోనే కంతి లింగవ్వతో వివాహం**

అదే సమయంలో ధళంలో చే రిన సందర్భంలోనే అప్పటికీ అందులో కొనసాగుతున్న నిర్మ ల్ జిల్లా కడెం మండలంలోని లక్ష్మీ సాగర్ గ్రామానికి చెందిన కంతి లింగవ్వతో వివాహం జరి గింది. ఈ క్రమంలో ఇద్దరు కీల క సభ్యులుగా ఎదిగారు. లింగ వ్వ జిల్లా కమిటీ సభ్యురాలు గా ప్రధాన భూమిక పోషించా రు. మంగి ప్రాంతంలో రిక్రూ ట్మెంట్ చేసినట్లు తెలుస్తోంది. 2022 డిసెంబర్ లో లింగవ్వ మహారాష్ట్ర చత్తీస్గడ్ సరిహద్దు ల్లో జరిగిన ఎన్కౌంటర్ లో మృ తి చెందారు. అప్పటి నుంచి అడేల్లు చత్తీస్ గడ్ దండకా రణ్యంలోకి వెళ్లారు.

**ఎక్కడ, ఎట్లా ఉన్నాడో అనుకు నే తరుణం లోనే**

కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను ఏరివేయాల ని, వారికి పట్టున్న ఆడవుల్లో పెద్ద ఎత్తున పోలీసు బలగాల తో కూంబింగ్ చేపట్టింది. అప్ప టి నుంచి వరుస ఎన్ కౌంటర్ల లో వందల సంఖ్యలో మావో యిస్టులు మృతి చెందుతున్న తరుణంలో మైలారపు అడెల్లు ఎక్కడున్నాడో.. ఎలా ఉన్నా డోనని కుటుంబీ కులు ఆందో ళన చెందుతున్న నేపథ్యంలో ఆయన మరణ వార్త వారి గుం డెను చెరువు చేసింది. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ లో జరిగిన ఎ దురు కాల్పుల్లో అడేల్లు మృతి చెందిన వార్త వారిని ఒక్కసా రిగా దిగ్భ్రాంతికి గురి చేసింది. చివరి చూపు కోసం మృతదే హాన్ని అప్పగించాలని కు టుం బీకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### నిబంధనలకు విరుద్ధంగా
### విచ్చలవిడిగా ప్రైవేట్, కార్పొరే ట్ పాఠశాలలకు
### ఓపెనింగ్ పర్మి షన్స్ ఇస్తున్న
### విద్యాకాధి కారులను సస్పెండ్ చేయాలి
### డబ్బుంటేనే అడ్మిషన్ ఇస్తా మంటున్న కార్పొరేట్ విద్యా సంస్థల
### తీరును యాజమాన్య విధానాలుఅప్రజాస్వామికం
### ఏఐవైఎఫ్ అదిలాబాద్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 7, (ప్రజా జ్యోతి)** విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ కార్పొరేట్ పా ఠశాలపై చర్యలు తీసుకోవాల ని, నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ప్రైవేట్, కార్పొ రేట్ పాఠశాలలకు ఓపెనింగ్ పర్మిషన్స్ ఇస్తున్న విద్యా శాకా దికారులను సస్పెండ్ చేయా లని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) అదిలా బాద్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ము ఖ్య నాయకులతో జిల్లా కేంద్రం లో సంఘ కార్యాలయంలో స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ మా ట్లాడుతూ డబ్బుంటేనే అడ్మిష న్ ఇస్తామంటున్న ప్రైవేట్ కా ర్పొరేట్ పాఠశాల తీరును ఏమి టని ప్రశ్నించరూ




... యా జ మాన్య విధానాలు అప్రజా స్వామికమని, ఒకవేళ విద్యా హక్కు చట్టంను కార్పొరేట్ ప్రై వేట్ విద్య సంస్థలు అమలు చేసినట్లయితే ఆర్థికంగా వెనుక బడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా రిటీ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు రాయితీతో అ డ్మిషన్లు పొందేవారు అన్నారు. సదరు పాఠశాలలో తమ పిల్ల లను చదివించాలనే కోరిక,ఆశ తీరేదిగా అన్నారు. కానీ, జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల పాఠ శాల యాజమాన్యం మాత్రం ధనార్జనే ధ్యేయంగా డబ్బులకే ప్రాధాన్యత ఇస్తున్నారని అ న్నారు. విద్యార్థులకు రాయితీ ఇవ్వాలని, ఇవ్వని యాజమా న్యాలు స్పష్టం చేయాలని వా రు డిమాండ్ చేశారు. నిబంధ నలకు విరుద్ధంగా వారి ఇష్టా రీ తుల్లో ఏర్పాటు చేశారని వారు ఆరోపించారు. నూతన పాఠశా లలకు మండల విద్యాశాఖ అ నుమతులు ఇచ్చే క్రమంలో పూర్తి స్థాయి పర్యవేక్షణ చేసి, వాస్తవిక రిపోర్టును పై స్థాయి అధికారులకు ఇవ్వాలి, కానీ అవేమీ జరగకుండా కాసుల కక్కుర్తికి విద్యా శాఖ అధికారు లు లొంగుతున్నారని, అందుకే యథేచ్ఛగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ఆరోపిం చారు. విద్యాశాఖ అధికారుల ను ప్రశ్నించారు. కొత్తగా ఒక పాఠశాలను ప్రారంభించాలంటే తనిఖీ ఫీజు, డిపాజిట్ తదిత రాలకు బడి ప్రాంగణం విస్తీర్ణా న్ని బట్టి రూ. లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు వివిధ ప్రభుత్వ శాఖలకు ఫీజు చెల్లించాలని, అగ్నిమాపక శాఖ ఎన్ఎసి, ట్రా ఫిక్ పోలీసుల క్లియరెన్స్, శాని టరీ సర్టిఫికెట్, పాఠశాల భవ నం పటిష్టత ధ్రువ పత్రాలు పొందాలన్నారు. ఒకసారి అను మతి పొందితే పదేళ్ల వరకు గడువు ఉంటుందని, గుర్తింపు లేని బడులకు విద్యా హక్కు చట్టం ప్రకారం రూ. లక్ష జరి మానా విధించవచ్చు కానీ అ దిలాబాద్ జిల్లాలో జరినా మా విధించిన దాఖలాల్లేవు. ఇప్ప టికైనా అదిలాబాద్ జిల్లాలో పూర్తి స్థాయిలో నిబంధనల కు విరుద్ధంగా ఓపెనింగ్ పర్మిషన్లు ఇస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐ వైఎఫ్ నేతలు దిగంబర్, రాజు, సచిన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.